ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 22-10-2025 పేజీలు : 6

## ప్రశాంతి హెచ్‌పి పెట్రోల్ బంకులో విస్తృత తనిఖీలు

- వరుస కథనాలతో స్పందించిన అధికారులు



5

# డీసీసీ అధ్యక్ష పదవికి పోటాపోటీ



వరంగల్ : కాంగ్రెస్‌లో పదవుల పండగకు రంగం సిద్ధమైంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటా పోటీ నెలకొంది. డీసీసీ అధ్యక్షుడిగా పలువురు రేసులో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వాయిదా పడడంతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా వివిధ స్థాయిల్లో నూతన కమిటీల నియామక ప్రక్రియ చేపట్టింది. డీసీసీ అధ్యక్ష పదవికి ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. పీసీసీ పరిశీలకులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. పలు నియోజకవర్గాల్లో సాధారణ జనం అభిప్రాయాలను సైతం సేకరించారు. డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులైన వారి జాబితాను టీపీసీసీ, ఏఐసీసీకి అందజేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా డీసీసీ పీఠం కోసం పోటీ తీవ్రం కావడంతో ఎవరికి ఆ పీఠం దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులున్న వారికే పీఠం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరికి వారే పదవిపై ధీమాగా ఉండగా, అధిష్టానం దృష్టిలో ఎవరున్నారే విషయం కానీ, ఇంచార్జీల పరిశీలనలో కార్యకర్తలు ఎవరి వైపు మొగ్గు చూపారనే విషయం కానీ తెలియాలంటే మరో ఒకటి, రెండు రోజులు ఆగాల్సిందే.

## తెలంగాణ రైజింగ్ - 2047

# సిటిజన్ సర్వేకు స్పందన...

5 లో..

- ఈనెల 25 తో ముగియనున్న సర్వే -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) : తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం అన్నారు.



## "సాస్కి" పథకం అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- నవంబర్ 30 లోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం
- కమిషనర్ తో కలసి సమావేశంలో పాల్గొన్న మేయర్

3

# చెడుపై విజయానికి చిహ్నమే నరకాసుర వధ

- నగర మేయర్ గుండు సుధారాణి

- ఉర్సు గుట్ట వద్ద ఘనంగా నరకాసుర వధ

- హాజరైన అశేష ప్రజానీకం

- ఆకట్టుకున్న సాంస్కృతిక, బాణాసంచా విన్యాసాల కార్యక్రమాలు





**వరంగల్ సిటీ, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):** చెడుపై విజయానికి చిహ్నమే నరకాసుర వధ అని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. నగరంలోని ఉర్సు గుట్ట వద్దగల కూడా మైదానంలో ఆదివారం రాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నరకాసుర వధను ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ఉత్సవాలు సాయంత్రం 6 నుంచి రాత్రి 9.45 గంటల వరకు సాగాయి. ఉర్సు ఆర్యసమాజ్ నుంచి శ్రీకృష్ణ సత్యభామ వేషధారణలో కళాకారులు ర్యాలీగా వచ్చారు. వారికి ఉత్సవ కమిటీ స్వాగతం పలికింది. అనంతరం కళాకారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో కూడా ప్రాంగణం కిక్కిరిసింది. శక్తివంతమైన బాణాసంచాతో చేసిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా నగర మేయర్ గుండు సుధారాణి, భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు శేషు, కార్పొరేటర్లు పల్లం పద్మ, పోశాల పద్మ, వేల్పుగోండ సువర్ణ, మిల్స్ కాలని సీఐ బొల్లం రమేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ సుధారాణి మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించాలన్నారు. మానవులలో గల చెడు లక్షణాలను వదిలి మంచి మార్గంలో నడవాలన్నారు. పూర్వకాలంలో జరిగిన సంఘటనలను నేటి తరానికి తెలియజేసే ఉద్దేశంతో నరకాసుర వధ ఉత్సవాన్ని నిర్వహిస్తున్న కమిటీకి అభినందలు తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల రవి మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ఎన్నో వ్యయ ప్రయాసలతో నరకాసుర వద ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ఇలాంటి ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన 58 అడుగుల నరకాసుర వధ ప్రతిమను బాణసంచాతో కాల్చే కార్యక్రమాన్ని మేయర్ సుధారాణి ప్రారంభించారు. మిల్స్ కాలనీ, ఇంతేజర్ గంజ్, ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# కోడిపందాల స్థావరాలపై దాడి

**వెంకటాపురం,అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):**
కోడిపందాల స్థావరాలపై వెంకటాపురం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.సోమవారందీపావళి పండుగ సందర్భంగా మండలంలోని తిప్పాపురంఅటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున కోడిపందాలు ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వెంకటాపురం సిఐ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు సిబ్బందితో కలిసి దాడులు చేశారు.పోలీసుల రాకను పసిగట్టిన పందెం రాయుళ్లు ద్విచక్ర వాహనాలను వదిలేసి అడవుల్లోకి పరారయ్యారు.ఘటన స్థలంలో పట్టుబడిన నలుగురు వ్యక్తుల వద్ద నుండి రూ.4వేల నగదు,26 ద్విచక్ర వాహనాలు,మూడు కోడిపుంజులు,8 కత్తులను స్వాధీన పరుచుకొని వీటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మీడియాకు తెలిపారు.



# హెల్త్ కార్డు లో ఉన్న అన్ని పరీక్షలు చేయించాలి

-పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ కావాలి

-ఉన్నతమైన విద్యతోపాటు పోషకాహార విలువలతో కూడిన ఆహారం అందించాలి

-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**రఘునాథపల్లి, అక్టోబర్ 21 ( ప్రజాజ్యోతి ):**
రఘునాథపల్లి మండలంలో ని ఖిలాషాపురం కేజీబీవీ ని జిల్లా కలెక్టర్రిజ్వాన్భాషాషేక్ ఆకస్మికం గా సందర్శించారు.ముందుగా స్టాఫ్ రిజిస్టర్ ని కలెక్టర్ పరిశీలించి. ఈరోజు అటెండ్ అయిన టీచర్ల గురించి, సెలవు పెట్టిన వారి గురించి వివరాలను స్పెషల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కిచెన్ లోకి వెళ్లి. వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు.తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణం లో ఉండాలని సూచించారు.మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు.దిక్సూచికార్యక్రమంలోలో భాగంగా. రెసిడెన్షియల్ విద్యార్థులకు ఇచ్చిన హెల్త్ కార్డులో నమోదు చేసిన పరీక్షలకు అనుగుణంగా. జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటి వరకు ఎంతమంది విద్యార్థులకు పరీక్షలు జరిగాయని అడిగి... వాటికి సంబంధించిన రిపోర్ట్ లను కలెక్టర్ పరిశీలించారు.స్థానికంగా ఆసుపత్రి లో మెడికల్ అధికారులు అందుబాటులో ఉంటున్నారా. విద్యార్థులకు కావలసిన టాబ్లెట్లను ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.చివరగా పదవ తరగతి క్లాస్ లోకి వెళ్లి. విద్యార్థుల తో పలు అంశాల మీద



కలెక్టర్ మాట్లాడారు.ఇప్పటి వరకు జరిగిన సిలబస్ గురించి, వివిధ టెస్ట్ ల్లో వచ్చిన మార్కు లను, ఏ విద్యార్థి ఏ సబ్జెక్ట్ లో వీక్ గా ఉన్నారు. మొదలగు అంశాల మీద కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మీరు బాగా చదివి. పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మన జిల్లా కు మంచి పేరు వస్తుందని.ఇందుకు తగ్గట్టు గా మీరు ఒక లక్ష్యం పెట్టుకొని కష్ట పడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఫణి కిషోర్, కేజీవీబీ హేమ లత పాల్గొన్నారు.

# అక్కరాజుపల్లి క్రాసింగ్ వద్ద నిత్యం ప్రమాదాలు

-రోడ్డు ప్రమాదాల నివారణకు రెయిన్బో యూత్ చర్యలు

- బారికేడ్స్ ఏర్పాటు కు సిఐ అబ్బయ్య సానుకుల స్పందన

**తరిగొప్పుల, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):**
అక్కరాజుపల్లి గ్రామానికి సమీపంలోని మూలమలుపు వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల పల్నాడు జిల్లా కారంపూడి గ్రామానికి చెందిన డాక్టర్ రవికిషోర్ (31) దురదృష్టవశాత్తు ప్రమాదంలో మృతిచెందడంతో ఈ సమస్య మరలా ప్రాధాన్యత సంతరించుకుంది.2023లోనే రెయిన్బో యూత్ అసోసియేషన్ సభ్యులు ముందడుగు వేసి, ప్రమాద సూచిక బోర్డులు క్రాసింగ్కు 100 మీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. ఈ చర్యలతో పగటి సమయంలో ప్రమాదాలు కొంత మేర తగ్గినప్పటికీ, రాత్రివేళల్లో ప్రమాదాలు కొనసాగుతున్నాయి.దీన్ని దృష్టిలో ఉంచుకొని యూత్ సభ్యులు మూలమలుపు వద్ద ఉన్న చెట్లకు ఎరుపు రంగు రేడియం స్టిక్కర్లు అంటించిడ్రైవర్లకుజాగ్రత్త సూచనలు అందేలా చేశారు.తాజాగా యూత్ సభ్యులు సిఐ అబ్బయ్యను కలిసి అక్కరాజుపల్లి బస్టాండ్ వద్ద మరియు ప్రమాదకర మూలమలుపు వద్ద బారికేడ్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఐ అబ్బయ్య వెంటనే స్పందించి, ఈ ప్రాంతాల్లో త్వరలో బారికేడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అదే విధంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చేస్తున్న సృజనాత్మక చర్యలకు యూత్ సభ్యులను ఆయన అభినందించారు.రెయిన్బో యూత్ సభ్యులు మాట్లాడుతూ మా






విజ్ఞప్తికి తక్షణ స్పందన ఇచ్చి సమస్య పరిష్కారానికి ముందడుగు వేసిన సిఐ అబ్బయ్య కు కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా ప్రమాదనికి కారణమైన చెట్టు ను అర్ అండ్ బి అధికారులు స్పందించిచెట్టునుతొలగించాలనివావానాదరులు వేడుకుంటున్నారు ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు బొగం అనూప్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ మాజి అధ్యక్షులు అంకం రాజు మంచినీళ్ల హరిప్రసాద్ అక్తర్ పలుచని హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన ఝాన్సీ రెడ్డిఅపూర్వ స్వాగతం

మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**రాయపర్తి అక్టోబర్ 21 ప్రజా జ్యోతిః**
ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షురాలు, అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రానికి విచ్చేసిన హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ని రాయపర్తి మండల సీనియర్ నాయకులు ఉల్లెంగల యాదగిరి, బీరం వెంకట్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు , టీపీసీసీ కో కన్వీనర్ కందికట్ల రాజయ్య కలిసి ఝాన్సీ రెడ్డికి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

# "సాస్కి" పథకం అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- నవంబర్ 30 లోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం**

**- కమిషనర్ తో కలసి సమావేశంలో పాల్గొన్న మేయర్**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):** సాస్కి( స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ) పథకం అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి పాల్గొని సాస్కి ప్రతిపాదనల రూపకల్పనలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సాస్కి ప్రతిపాదనలను 30 నవంబర్ 2025 లోగా అధికారులు పథకానికి సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకొని వ్యూహాత్మక ప్రణాళికతో స్థలాలను గుర్తించి, తగిన డాక్యుమెంటేషన్తో అన్ని అంశాలను క్రోడీకరించి ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. సాస్కి పథకంలో భాగంగా చారిత్రాత్మక నేపథ్యం కలిగిన నగరంలో పురాతత్వ విధానాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని, నైబర్ హుడ్ ప్రణాళిక అంశంలో పాదచారులు నడిచే మార్గాలను అభివృద్ధి చేయడం, మౌలిక వసతులను కల్పించడం, ప్రజలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టడంతో పాటు సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు పార్కుల అభివృద్ధి, ఓపెన్



స్పేస్ లను అభివృద్ధి చేయడం స్పాంజ్ సిటీ కాన్సెప్ట్ లో భాగంగా నగరంలో స్పాంజ్ పార్క్ ఏర్పాటు చేయడం, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించడం, సిటీ గ్రీన్ కార్యక్రమం లో భాగంగా నగరం లో 50 ఎకరాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు నగరం లోగల చారిత్రాత్మక (పురాతన) బావులను పునరుద్ధరించే అంశాలను పొందుపరచాలని ఈ సందర్భంగా మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత%ఓ% డి ఈ శివానంద్ స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీజేయు ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ జన్మదిన వేడుకలు

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** టీజేయు ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు,, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్,ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాజేష్, సమాజంలో ఉన్నత విలువలకు ప్రాధాన్యం ఇస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తన సహచర జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు



జర్నలిస్టుల అభివృద్ధికై పాటుపడతానని మా నినాదానమే జనం కోసమే జర్నలిస్ట్ సమాజంలో జర్నలిజం తరపున ఉన్నత సేవలు అందించుటకై తాను ఎప్పుడు ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మంగ శంకర్, ప్రధాన కార్యదర్శి సుప్రీం, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు సాంబయ్య కోశాధికారి నవీన్ చారి సహాయ కార్యదర్శులు అప్రోజు అర్జున్ కుమార్, మధు, పరశు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా ప్రైమ్ స్కూల్లో దీపావళి పండుగ వేడుకలు

**దామెర, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):** ఏకశిలా ప్రైమ్ స్కూల్లో దీపావళి పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. భారతీయ ధర్మానికి సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను కాలుష్య రహితంగా జరుపుకోవాలని అవగాహన కల్పిస్తూ సోమవారం మండలంలోని ఏకశిల స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులకు తల్లిదండ్రులకు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను




జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి దీప ప్రతి మలతో ప్రదర్శన ఇచ్చారు. 208 దీపాలను వెలిగించి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. దీపావళి పర్వదినవిశిష్టతనుతెలియజేస్తూఆధునికరసాయనాలతోరూపొంద ుతున్నబాణాసంచానుప్రయోగించడంతో మానవాళికికలిగే ప్రమాదాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్గోకుల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ దీపా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ అధికారుల తరఫున కలెక్టర్కి దీపావళి శుభాకాంక్షలు

**-హనుమకొండలో టీజీఓ రాష్ట్ర, జిల్లా నాయకుల మర్యాదపూర్వక భేటీ**

**హనుమకొండ, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో టీజీఓ నాయకులు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఐఏఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో గెజిటెడ్ అధికారులు కీలక భూమిక వహించాలన్నారు. జిల్లా అభివృద్ధిలో ముందంజలో ఉండేందుకు ప్రతి అధికారి కృషి



చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వరరావు, మేన శ్రీను, సంజీవరెడ్డి, భాను ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్ కుమార్, బాలరాజు, రవీందర్ సింగ్, నవీన్, కోశాధికారి రాజేష్ కుమార్, మాధవరెడ్డి, రఘుపతి రెడ్డి, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ ఆర్థిక సహాయం

**రాయపర్తి అక్టోబర్ 21 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఈ మధ్యకాలంలో వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు, చేరికల కమిటీ సభ్యులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం కుటుంబాలను సందర్శించి వారికి ఒక్కొక్క కుటుంబానికి రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యం అందించడం జరిగిందని ఆయన తెలిపారు . పరామర్శించిన బాధ్యత కుటుంబం వివరాలు కసర బోయిన రామచంద్రు, కసరా బోయిన సాయిలు, ఆసం శ్రీనివాస్, అయిత ఇందిరా, పీరని మల్లయ్య, ఐత సోమ నరసయ్య, అయిత జంపి, ఉబ్బని ఎల్లమ్మ, ఉబ్బని రమ, ఐత కుమార్ విజయ, గారె శ్రీనివాస్, గారే లక్ష్మి తదితరుల కుటుంబాలను పరామర్శించే ఒక్కో కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, జెడ్పిటిసి మాజీ రఘుకుమార్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ సభ్యులు గజవెల్లి ప్రసాద్ ఐట రామచందర్, సింహాద్రి, స్వామి, చందు సతీష్, రాము, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడు, అశోక్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుక్ మరియు అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ**

**చెన్నారావుపేట అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం లోని కేజీబీవి పాఠశాల లో హెడ్ కుక్ ఒక్క పోస్టు మరియు మోడల్ స్కూల్ అమీనాబాద్ యందు అసిస్టెంట్ కుక్ రెండు పోస్టులకు అర్హులు అయిన వారు దరఖాస్తులు చేసుకోగలరు అని ఎం.ఈ. ఓ తెలిపారు. కేజీబీవి పాఠశాల లో ఒక్క హెడ్ కుక్ పోస్టుకు పదవ తరగతి పాస్ అయి ఉండాలి. అలాగే మోడల్ స్కూల్ అమీనాబాద్ పాఠశాల యందు గల అసిస్టెంట్ కుక్ పోస్టులకు (రెండు) ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి. పై పోస్టులకు అప్లై చేసే వారు తప్పకుండా స్థానిక మండలం వారు అయి ఉండాలి. అలాగే వారు 18 నుండి 45 సంవత్సరాలు లోపు ఉండాలి. మహిళలు మాత్రమే అప్లై చేయాలి. వంటలో అనుభవం కల్గి ఉండాలి .ఈ పోస్టులకు దరఖాస్తులు చివరి తేది 25 అక్టోబర్ 2025. ఇట్టి దరఖాస్తులకు స్టడీ సర్టిఫికెట్లు , ఆధార్ కార్డు,పాస్ ఫోటో తదితర సర్టిఫికెట్ లను అటాచ్ చేయగలరు. హెడ్ కుక్ పోస్టులకు దరఖాస్తులను కేజీబీవి పాఠశాల యందు అలాగే అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ను మోడల్ స్కూల్ అమీనాబాద్ యందు సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ తెలిపారు.

# రెండవ భాగం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు పంపిణీ

**వాజేడు, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం (ఎంఈఓ కార్యాలయం) నందు ప్రభుత్వం అందించే రెండవ భాగం ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంఈఓ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులకు మంగళవారం పంపిణీ చేశారు. అలాగే సెర్ఫ్ ఏపిఎం సతీష్ ఆధ్వర్యంలో వాలంటీర్ల కొరకు ఉల్లాస్ మెటీరియల్ కు సంబంధించిన మార్గదర్శిని, బ్రౌజర్స్, చదువుకోని వారి కొరకు సంతకం నుండి ప్రాథమిక అక్షరాస్యతను పెంచేందుకు (నేర్చుకునే వారికి) సంబంధించిన అక్షర వికాసం పుస్తకాలను ఎంఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ సీసీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సెర్ఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# హెచ్‌పి పెట్రోలు బంకులో నిబంధనలు బేఖాతరు

**వ్యవసాయ బోర్ ను కమర్షియల్ కు వాడుకొంటున్న వైనం**

**ఏడాదిగా కొనసాగుతన్న విద్యుత్ చౌర్యం**

**పంచాయతీ అనుమతి లేకుండానే పెట్రోల్ బంకు నిర్మాణం**

**మల్హర్, అక్టోబర్ 21 :** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని హెచ్ పి పెట్రోలు బంకు నిబంధనలు బేఖాతరు చేస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం పెట్రోలు గన్ ట్యాపరింగ్ చేయడం వినియోగదారుడు గమనించి నిలదీసిన విషయం పై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఈ బంకులో వినియోగదారులకు అందించాల్సిన సేవలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపించాయి. ఇటు వినియోగదారులకే కుచ్చు టోపి పెడుతున్న నిర్వాకమే కాకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. ఈ బంకు అవసరానికి ఉచిత వ్యవసాయ కనెక్షన్ బోర్ నుంచి నీటిని ఓ ప్రత్యేక కుండి లో లిఫ్ట్ చేసి దాని ద్వారా గుట్టు చప్పుడు కాకుండా సింగిల్ ఫేస్ మోటార్ ద్వారా బంకు అవసరానికి వాడుకుంటున్నారు. పైకి కమర్షియల్ కు



అనుగుణంగా సోలార్ నెట్ మీటర్ క్యాటగిరి 2 కింద విద్యుత్తు కనెక్షన్ తీసుకుని వ్యవసాయ బోరు ద్వారా వాటర్ కుండి నుండి లిఫ్ట్ చేసి కమర్షియల్ అవసరాలకు వాడుకొవడం కొసమెరుపు. మీటరు ఉన్నప్పటికీ అది తిరగకుండానే నిటి కోసం వ్యవసాయ బోర్ నుంచి విద్యుత్తు వినియోగించుతూ ఏడాదిగా విద్యుత్ శాఖ అధికారులకే మస్కా కొడుతున్నారు. ఈ విషయం పై విద్యుత్ శాఖ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో చూడాలి. ఇదిలా ఉండగా బంకు ఏర్పాటు కు ముందు టౌన్ ప్లానింగ్ అనుమతి తప్పనిసరి. అటు టౌన్ ప్లానింగ్ ఉందో లేదో తెలియదు కానీ పంచాయతీ నుంచి మాత్రం అధికారికంగా భవన నిర్మాణంకు అనుమతి లేకుండానే నిర్మాణం చేసి ప్రారంభించినట్లుగా తెలుస్తుంది. ఇప్పుటికైన ఇటు పంచాయతీ, విద్యుత్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కార్తీక మాస ఉత్సవాలకు ముస్తాబైన కోట గుళ్ళు

**-ఈనెల 22 నుండి నవంబర్ 20 వరకు కార్తీక మాస పూజలు**

**-నవంబర్ 5న ఆలయంలో దీపోత్సవం**

**-కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు కార్తీక మాస ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 22 బుధవారం నుండి , నవంబర్ 20వ తేదీ వరకు ఆలయంలో ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కార్తీకమాసం నెలరోజులపాటు సాయంత్రం కార్తీక పురాణం హనుమాన్ చాలీసా పఠనం జరుగుతుంది. అదేవిధంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 5న కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో మట్టి ప్రమిదలతో 21 వేల దీపాలను ఏర్పాటు చేయనున్నారు. దీపోత్సవానికి నూనెను అందజేసే భక్తులు ఆలయ అర్చకులు



జూలపల్లి నాగరాజు సెల్ నెంబర్ 91005 12458 ను సంప్రదించాలని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది. నెల రోజులపాటు జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపేశ్వర స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరు.

# డి.ఎస్.పి ఉద్యోగానికి ఎంపికైన నవీన్ కు ఘన సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** గణపురం మండలంలోనికొండాపురం గ్రామానికి చెందిన దానం సమ్మయ్య,రమ దంపతుల కుమారుడు దానం నవీన్ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 పరిక్షా ఫలితాల్లో 28వ ర్యాంక్ సాధించి డిఎస్పీ ఉద్యోగం పొందిన సందర్భంగా గ్రామస్తులు మంగళవారం నవీన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ తో పాటు ఆయన తల్లిదండ్రులను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేశారు. నూతనంగా డిఎస్పీ ఉద్యోగం పొందిన నవీన్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో చాడ కిష్టస్వామి ముదిరాజ్,గడ్డంరమేష్,మామిడిసుధాకర్,మద్దెల అశోక్,చిట్టిమల్ల



రవి,మామిడిబాలక్రిష్ణ,మామిడిసర్వేషం తదితరులు పాల్గోన్నారు.

# పట్టాభి రామాలయ అభివృద్ధికి నగదు అందించిన

**-గణపురం సోసైటీ ఉపఅధ్యక్షులు సిరిగినేని బాబురావు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** గణపురం మండల కేంద్రం లోనిపట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో రాబోయే కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ అష్ట బలిపీఠ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా స్థానిక



గణపురం మండల కేంద్రానికి చెందిన సిరిగినేనీ సుమలత బాపురావు గణపురం మండల సొసైటి ఉపాధ్యక్షులు 10005 రూపాయలు ఆలయ కమిటికి నగదుగా అందజేశారు.

# వైన్ షాప్‌లో దొంగతనం

**ధర్మసాగర్, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ మండల కేంద్రంలో






ఉన్న శ్రీ బాలాజీ వైన్ షాప్‌లో గుర్తు తెలియని దొంగలు ఆదివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. రాత్రి వేళలో షాప్ వెంటిలేటర్ పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు క్యాష్ కౌంటర్‌లోని 20వేల నగదు, మద్యం బాటిల్స్ దోచుకెళ్లారు. ఉదయం షాప్ తెరిచినప్పుడు విషయం వెలుగులోకి వచ్చింది. వైన్ షాపు యజమాని పోలేపల్లి శ్యాంసుందర్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఈనెల 24 మహాధర్నా విజయవంతం చేయండి

**ధర్మసామాజ్ పార్టీ కార్యదర్శి కండే రవి**




**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** ధర్మసమాజ్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో 24 న ఇందిరా పార్క్ దగ్గర హైదరాబాదులో జరగబోయే మహా ధర్నాకు సారాధ్యం వహిస్తున్న ఉమ్మడి ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు,బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ నేతృత్వంలో చేయబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునివ్వడం జరిగింది. దేశ జనాభాలో 133 కులాలు 60 శాతం ఉన్న బీసీలు కేవలం 29 శాతం రిజర్వేషన్ ని మాత్రమే అనుభవిస్తున్నారు తద్వారా వీరు ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో అగ్రకుల పార్టీల చేతిలో 70 సంవత్సరాలు దగా పడ్డది చాలు వీరికి న్యాయబద్ధంగా రావాల్సిన 42% రిజర్వేషన్ ని రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చితేనే బీసీలకు సంపూర్ణ విముక్తి జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గణపురం మండల కేంద్రంలోని బీసీలు, బహుజన సంఘాల వారందరూ మహాధర్నా కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సైదులు పాష, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, రజక సంఘం నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, కోగిల జితేందర్, కుర్రి స్వామినాథన్, ఇంజపల్లి విక్రమ్, ఎస్.కె ఇమామ్, ఇంజపెల్లి రవి పాల్గొన్నారు.

# గణపురం విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** గణపురం విశ్వబ్రాహ్మణ సంఘం టౌన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్షులుగాచిలుమోజుకిరణ్. ఉపాధ్యక్షులుగా బాలాజీ నవీన్ లు ఎన్నికయ్యారు. నూతన కమిటీని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# భార్య కాపురానికి రావడంలేదని మనస్థాపంతో భర్త ఆత్మహత్య

**-బస్వరాజుపల్లి శివారు కుంటలో మృతదేహం లభ్యం**

**-సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్ఐ అశోక్**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 21:** తన భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది నగరంపల్లి గ్రామానికి చెందిన వంగ నరేష్ (34) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన మంగ నరేష్(34) అనే వ్యక్తి భూపాలపల్లి భాస్కర్ గడ్డకు చెందిన భాగ్యలక్ష్మీతో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. కాగా మూడు నెలల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో భాగ్యలక్ష్మీ తన ఇద్దరు పిల్లలతో కలిసి భూపాలపల్లిలోని తల్లి గారి ఇంటికి వెళ్లింది. దీంతో నరేష్ ఈ నెల 19న భార్యను ఇంటికి తిరిగి రమ్మని ఒప్పించేందుకు నరేష్ భూపాలపల్లికి వెళ్లగా. ఆమె కాపురానికి రానని చెప్పడంతో నరేష్ తిరిగి నగరం పల్లిలోని తన ఇంటికి వచ్చాడు. తిరిగి అదే రోజు నరేష్ పని ఉందని తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. నరేష్ మూడు రోజుల నుండి సమాచారం లేకపోవడంతో ఆందోళన చెందిన అతని తల్లిదండ్రులు కొడుకు ఆచూకీ కోసం ప్రయత్నం చేశారు. కాగా, మంగళవారం బస్వరాజుపల్లి శివారు ఓ కుంటలో చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులు నరేష్ మృతదేహం కనబడడంతో పోలీసులకు, తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రేఖ అశోక్, సిబ్బందితో కలిసి మృతదేహాన్ని బయటకు తీసి, పంచనామా నిమిత్తం భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.

# ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకులో విస్తృత తనిఖీలు

**-వరుస కథనాలతో స్పందించిన అధికారులు**

**మల్హర్, అక్టోబర్ 21 ప్రజాజ్యోతి :** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో మంగళవారం జిల్లా డిసిఎస్ఓ ఆదేశాల మేరకు లీగల్ మెట్రాలజీ, హెచ్ పి పెట్రోలియం సేల్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇటీవల పెట్రోల్ బంకు లో ఓ వినియోగదారుడు తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కొట్టించేందుకు తాడిచెర్ల ప్రశాంతి హెచ్ పి బంకులోకి వెళ్లగా సిబ్బంది ట్యాపరింగ్ చేస్తూ దొరికిపోవడంతో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయం పై పలు పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితం అయిన విషయం తెలిసిందే. కాగా స్పందించిన అధికారులు బంకుల్లో పెట్రోల్ నాణ్యత, తూనికలు, ఉచిత సౌకర్యాలైన గాలిపంపు, మంచినీరు, టాయిలెట్స్ తదితర వాటిని తనిఖీ చేసినట్లు తెలిపారు. పూర్తి నివేదికను డిసిఎస్ఓకు అందజేయనున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా వినియోగదారులకు



కనీససౌకర్యాలుఅందజేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బంకు పై చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో పాల్గొన్న 3 లక్షల మంది

**-ఈనెల 25 తో ముగియనున్న సర్వే -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వ తేదీతో ముగుస్తుందన్నారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %షష్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీజ.ఱఅ "/వశ్రీఖఅస్త్రుఅఖతీఱంఱఅస్త్ర% అనే వెబ్సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సిందిగా కలెక్టర్ తెలియ చేశారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారన్నారు. జిల్లాకి సంబంధించిన వివిధ శాఖలకు చెందిన గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు, ప్రజలందరూ కూడా ఈ సర్వే లో పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

# వెంకటాపురం మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం

**- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు**



**వెంకటాపురం,అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.వెంకటాపురం పోలీస్ శాఖ,మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్,చేయూత సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఆర్పిఎఫ్ 39వ బెటాలియన్ డిఎస్పి వెంకటకృష్ణ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."అమ్మ జన్మనిస్తే -రక్తదానం పునర్జన్మనిస్తుంది"అని పేర్కొన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ఊపిరి నిలవాలంటే అది రక్తదానంతోనే సాధ్యమవుతుందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.యువత,విద్యార్థుల్లో రక్తదానంపై అవగాహన కల్పించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ రక్త దానం ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళులర్పించారని కొనియాడారు.రక్తదానం చేసిన యువకులకు ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు**

**సీఐ పులి రమేష్, ఎస్సై అక్కనపల్లి ప్రవీణ్ కుమార్**

**ఎల్కతుర్తి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పించారు ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి కిషన్ రావు 1991 లో భూపాలపల్లి వద్ద బాంబు బ్లాస్ట్ లో చనిపోయాడు వారి కుటుంబాన్ని సీఐ పులి రమేష్, అక్కనపల్లి ప్రవీణ్ కుమార్ సిబ్బందితో సూరారం గ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి తల్లిదండ్రులు మాధవరావు, కమలమ్మ, దంపతులకు నూతన వస్త్రాలు బహుకరించి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని సమాజం ఎల్లవేళలా వారికి ఋణపడి ఉంటుందని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహిస్తూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత గుర్తు చేశారు. విరామం లేకుండా అనునిత్యం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అలాగే అకాల వర్షం వచ్చినప్పుడు తదితర సందర్భాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతుందన్నారు. ప్రతిరోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ముందుకు వెళ్లే పోలీస్ అధికారులు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో కానిస్టేబుల్ విఠల్ రావు, కానిస్టేబుల్ బక్కయ్య, తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్, ప్రహల్లారావు, వేణు, పిట్టల మహేందర్, పులింటి సంపత్, దూలం ప్రభాకర్, శ్రీధర్రావు, హింగే రవీందర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ఫోసిస్ కంపెనీ ఆధ్వర్యంలో గర్ల్స్ జూనియర్ కళాశాలకు కంప్యూటర్లు అందజేత

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** జనగామ గర్ల్స్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇన్ఫోసిస్ కంపెనీ ఆధ్వర్యంలో మూడు కంప్యూటర్లను కళాశాలకు ఇవ్వడం జరిగినది. ఇన్ఫోసిస్ కంపెనీ కంప్యూటర్స్ ఇవ్వడం పట్ల జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కళాశాల విద్యార్థినులకు ఉన్నతపరిజ్ఞానం. సాంకేతిక పరిజ్ఞానం అందుతుందని తెలియజేశారు. కళాశాలకు కంప్యూటర్లు రావడానికి సహాయపడిన ఇన్ఫోసిస్ ఉద్యోగులు రాపాక నాగరాజ్, రాపాక స్వాతి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్ కంపెనీ సీనియర్ ఉద్యోగులు రాపాక స్వాతి మాట్లాడుతూ విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి నైపుణ్యం కనభరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునంద, రాపాక నాగరాజు, పజ్జురి జయహరిశ్, మహంకాళి, హరిచందర్, బిజ్జాల నవీన్, కన్నా పరశు రాములు, మోశెట్టి సంతోష్, తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ ఎం హరిత పిలుపు-ఈ నెల 25వ తేదీతో ముగియనున్న సర్వే

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ



రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగియనున్నది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్న డబ్ల్యు డబ్ల్యు డాట్ తెలంగాణ గోవ్ డాట్ ఇన్ అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎం హరిత ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### ధర్మపురిలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి - అడ్లూరి

**ధర్మారం,అక్టోబర్21(ప్రజా జ్యోతి న్యూస్):** దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈరోజే ధర్మపురి ప్రజల నిజమైన దీపావళి పండుగనీ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిగ్రీ కళాశాల మంజూరు కావడం ధర్మపురి యువతకు కొత్త భవిష్యత్తు దిశ చూపుతుంది.ఇకపై ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వలస అవసరం ఉండదని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధర్మపురి ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు.ప్రజల కష్టాలు తెలిసిన వాడిని కాబట్టి విద్య, ఉపాధి రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం,ధర్మారం మండలంలో ఐటీఐ కళాశాల నిర్మాణానికి భూమిపూజ ఇప్పటికే నిర్వహించాం.నేరేళ్ల గ్రామం వద్ద సుమారు రూ.200 కోట్ల వ్యయంతోఇంటిగ్రేటెడ్స్కూల్నిర్మాణంచేపట్టబోతున్నామన్నారు.ఎందరో మేధావులు,కవులు, వేదపండితులను తీర్చిదిద్దిన శ్రీ లక్ష్మీ నరసింహసంస్కృతాంధ్రకళాశాలనుపునఃప్రారంభించాం,అదనంగా ధర్మపురి ప్రాంత యువతను పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి యూత్ ట్రైనింగ్ సెంటర్,డిజిటల్ లైబ్రరీ,ఇ-క్లాస్ రూమ్లు



ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు భూసేకరణ బాధితులకు సుమారు రూ.17 కోట్ల పరిహారం ఇప్పటివరకు అందజేశామని మంత్రి తెలిపారు.గత పదేళ్లలో అధికారంలో ఉన్నవారు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు. కానీ మా ప్రభుత్వం మాత్రం ప్రజల ఆశలు నెరవేర్చే పరిపాలనకు కట్టుబడి ఉంది. సంక్షేమమే మా ధ్యేయమని అన్నారు.సంక్షేమం, సమగ్రాభివృద్ధి,సమానత్వం ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ మూడుప్రధాన స్తంభాలు. ప్రజలకు వాస్తవ మార్పు కనిపించేటట్లు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పేషంట్లకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోపండ్లు, బ్రెడ్డు పంపిణీ

**వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):** వేములవాడప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న 60 మంది పేషంట్లకుమై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుడు మధు మాట్లాడుతూ వరంగల్ వాస్తవ్యులు పోమార్ శ్రీనివాస్ లక్ష్మి దంపతులు అమావాస్య సందర్భంగా అందించిన సహకారంతో పేషెంట్లకుపండ్లు,




బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ట్రస్టు ద్వారాసాయం చేయాలనుకునే దాతలు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, నక్క వేణు, చింతపంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లెవెల్ క్రీడలు యువకులు సద్వినియోగంచేసుకోవాలి

**ధర్మారం,అక్టోబర్21(ప్రజా జ్యోతి న్యూస్):** బ్లాక్ లెవెల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఎం.వెంకట రాంబాబు టోర్నీ నిర్వాహకులు మహేష్ తెలిపారు.ఈనెల 24,25 తేదీలలో టీఎస్ఆర్ జెసి బాలురు నంది మేడారంలో ధర్మారం,ఎలిగేడు మండలాల జట్లు బ్లాక్ లెవెల్ క్రీడలు మీట్ యువతరంగ్ యూత్ అసోసియేషన్1255/2009 ఆధ్వర్యంలో బాలురకు వాలీబాల్,కబడ్డీ,400 మీటర్స్ రన్నింగ్,షార్ట్ పుట్,షటిల్ బ్యాడ్మింటన్,చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు.రెండుమండలాలకుచెందిన15నుంచి29సంవత్సరాల మధ్య గల యువకులు అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పోటీలో పాల్గొనే యువకులు23వ తేదీన సాయంత్రం ఐదు గంటల లోపు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు.రిజిస్టర్ చేసుకునే క్రీడాకారులు7993604489 , 9866007827 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు మహేష్ తెలిపారు.

# అట్టహాసంగా ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి),అక్టోబర్ 21 :** 69వ ఎస్ జి ఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14, సంవత్సరాల బాలబాలికల చదరంగ పోటీలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ పోటీలకు ఉమ్మడి నాలుగు కరీంనగర్, పెద్దపల్లి,సిరిసిల్ల,జగిత్యాల జిల్లాలోని 40 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ చదరంగం గొప్ప ఆలోచనా శక్తిని ఇస్తుందన్నారు.విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెప్పారు. మేధో సంపత్తికి చెందిన క్రీడ కావడంతో విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడపై ఎక్కువ దృష్టి సారించాలని, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, ఓడిపోతే కసి పెంచుకొని మళ్లీ గెలవడానికి ప్రయత్నించాలే గానీ, కుంగిపోవద్దని సూచించారు.ఇందులో గెలుపొందిన క్రీడాకారులు వచ్చేనెల పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గడ్డాలా శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్,అర్బిటర్ కర్ణాకర్ రెడ్డి ఓదెల, ఎలిగేడ్ మండలాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, సతీష్ బాబు, భరోసా నాగరాజు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,వెంకటేష్, ఖాజాబీ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శృంగేరి పీఠాధిపతి ధర్మ విజయయాత్ర విజయవంతం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 21, (ప్రజాజ్యోతి):** వేములవాడలో అక్టోబర్ 19, 20 తేదీలలో శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ తీర్థ మహాస్వామి వారి ధర్మవిజయయాత్ర మహెూత్సాహంగా అఖండ భక్తిశ్రద్ధల మధ్య వైభవోపేతంగా నిర్వహించబడిందనిప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన శోభాయాత్ర, చంద్రమౌళీశ్వర పూజా కార్యక్రమం, స్వామి వారి అనుగ్రహ భాషణం భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయని, మహాస్వామి వారి దివ్యసాన్నిధ్యంతో క్షేత్రం మరింత పవిత్రతను సంతరించుకుందని, ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన భక్తజన సమూహానికి, ప్రభుత్వాధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, ఆధ్యాత్మిక వేత్తలకు, విద్యావేత్తలకు, అన్ని వర్గాల ప్రజలకు, దేవస్థాన సిబ్బందికి మరియు బ్రాహ్మణోత్తములకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామి వారు దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి, అనేక మూల్యవంతమైన సూచనలు, సలహాలు అందజేసి, అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా కొనసాగించాలనే ఆదేశాలు ఇచ్చారని అన్నారు. స్వామి వారి ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతుందని తెలియజేశారు.